రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

- బోథ్ నియోజకవర్గానికి మహర్దశ
- మూడు ఎత్తిపోతల పథకాలు మంజూరు
- 8,800 ఎకరాలకు అందనున్న సాగునీరు



డిజిటల్ సర్వేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే (ఫైల్)

ఇచ్చోడ: బోథ్ నియోజకవర్గనికి మహర్దశ రానున్నది. నియోజకవర్గంలో నేరడిగొండ మండలంలోని తేజపూర్, బుగ్గారం, బజార్‌హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామాల పరిధిలోని ఎత్తి పథకల పథకాలు మంజూరు అయ్యాయి. గత రెండు రోజుల క్రితం ఎత్తిపోతల పథకం డిజిటల్ సర్వేను బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ప్రారంభించారు. మూడు ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా 8,800 ఎకరాలకు సాగు నీరు అందనుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎత్తిపోతల పథకాలు మంజూరు కావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

మూడు ఎత్తిపోతల పథకాలు..

నేరడిగొండ మండలంలోని తేజాపూర్, పాచ్చెర మధ్యలో పెద్దవాగుపై ఎత్తిపథకల పథకం ద్వారా తేజాపూర్, పాచ్చెర, కుమారి, చించోలి గ్రామాల రైతులకు 3,000 ఎకరాలకు సాగునీరు అందనుంది. బుగ్గారం వద్ద కడెం వాగుకు ఎత్తిపోతల పథకం ద్వారా చిన్నబుగ్గారం, పెద్దబుగ్గారం గ్రామాల రైతులకు 2,800 ఎకరాలకు సాగునీరు అందనుంది. బజార్‌హత్నూర్ మండలంలోని పిప్రి వద్ద కడెం వాగుపై నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా పిప్రి, వర్తమన్నూర్, మోదే, ఎల్లయ్యపల్లె గ్రామాలకు 3,000 ఎకరాలకు సాగునీరు అందనుంది. దాదాపుగా 10 గ్రామాల రైతులకు 8,800 ఎకరాలకు సాగునీరు అందనుంది.

ఒక్కోక్క పథకానికి రూ. 50 కోట్లు..

ఒక్కక్క ఎత్తిపథకాల పథకాన్ని రూ. 50 కోట్లతో నిర్మించనున్నారు. డిజిటిల్ సర్వే పూర్తయిన తరువాత పనులు మొదలు కానున్నాయి. చిన్న నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ కంపెనీ వారు డిజిటల్ సర్వేను ప్రారంభించారు. ముందుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో భారీ మోటర్లతో నీటిని ఎత్తిపోసి కాల్వలు, పైపులైన్‌ల ద్వారా సాగునీరు అందించనున్నారు. బోథ్ మండలంలోని పెద్దవాగు, బజార్‌హత్నూర్ మండలంలోని కడెం వాగు నీరంత నిర్మల్ జిల్లాలోన కడెం ప్రాజెక్టులోకి చేరుతుంది. వర్షాలు కురిసినప్పుడు కడెం ప్రాజెక్ట్‌లో ఫ్లో ఎక్కువ కావడంతో నీటిని వదలేయడం ద్వారా వరద నీరు గోదావరిలో కలిసిపోతుంది. దీంతో నీరు వృథాగా పోతుండడంతో ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందించేందుకు శ్రీకారం చుట్టారు.

సర్వే పూర్తికాగానే పనులు ప్రారంభిస్తాం



మూడు ఎత్తిపోతల పథకాల నిర్మాణాల కోసం డిజిటల్ సర్వే ప్రారంభమైంది. సర్వే పూర్తికగానే ప్రభుత్వానికి నివేదిస్తాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం

– రాథోడ్ భీంరావు, చిన్ననీటిపారదలశాఖ డీఈ.

మహాగర్జన జయప్రదం చేయండి



మాట్లాడుతున్న మల్లేశ్

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో సోమవారం జరిగే ఆసరా, చేయూత పింఛన్‌దారుల సన్నాహాక మహాగర్జనను దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు జయప్రదం చేయాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు నాందేవ్, విలాస్, నివర్తి, అంజద్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాటలకే పరిమితం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ: బీఆర్ఎస్ మాటలకే పరిమితమైందని, మళ్లీ అధికారంలోకి రావడం కలగానే మిగిలిపోతుందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. సొనాల మండలంలోని చింతల బోరి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు, జోగి సమాజ్ అధ్యక్షుడు నాగనాథ్ కాంగ్రెస్‌లో చేరగా.. ఆదివారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగనాథ్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ అభివృద్ధి ఆడే గజేందర్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో చింతలబోరి మాజీ సర్పంచ్ బుర్కే రాందాస్, కేంద్రే మాధవ్ రావు పటేల్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఎండీ సద్దాం, గజ్జెల అశోక్, బద్దం పోతారెడ్డి పాల్గొన్నారు.

ఆడే గజేందర్‌ను కలిసిన సీపీఐ నాయకులు

కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌ను సీపీఐ జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి సత్కరించారు. రైతుల సమస్యలు, స్థానిక ప్రజా సమస్యలపై చర్చించారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు

నేరడిగొండ: మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. మండల కేంద్రంలోని బోథ్ ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లోని ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీటి కొరత, రహదారి సమస్యలు, విద్యుత్ అంతరాయం, వైద్య సౌకర్యాల వంటి అంశాలను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా సాధ్యమైనంత త్వరగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇంద్రవెల్లి: పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పలువురి లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారు. పేదల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జితేందర్, సోమోరే నాగోరావ్, కొరెంగా సుంకట్‌రావ్, సూర్యవంశీ ఉత్తం, దయానంద్, గోపినాథ్ పాల్గొన్నారు.

ఖానాపూర్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



జనహిత పాదయాత్రకు వెళ్తున్న నాయకులు

కైలాస్‌నగర్: క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సంసిద్ధం చేయడమే లక్ష్యంగా ఏఐసీసీ అగ్ర నాయకురాలు, పీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఖానాపూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు కంది శ్రీనివాస రెడ్డి, ఆడే గజేందర్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో వేలాది మంది కార్యకర్తలు, నాయకులు ఆదివారం తరలివెళ్లారు. జనహిత పాదయాత్రలో పాల్గొన్నారు. తరలివెళ్లిన వారిలో పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

‘స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం’

ఉట్నూర్‌రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకెళ్లాలని మండల అధ్యక్షుడు బింగి వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆయా బూత్‌లలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీ చేపట్టిన పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలులో విఫలమైందన్నారు. కార్యక్రమంలో కొండేరి రమేష్, కాల్వ రవి, సంపంగి గంగాధర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నార్నూర్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాడే నాందేవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు. గత ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం కింద రూ. 10 వేలు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవేతనం వెంటనే ఇవ్వాలన్నారు.

కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు

బజార్‌హత్నూర్: కాంగ్రెస్‌లో కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మాజీ ఎంపీ సోయం బాపురావ్ అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లేపూల నర్సయ్య పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేందుకు కష్టపడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో బొడ్డు గంగారెడ్డి, సత్యవతి కోటేష్, గోక గణేష్‌రెడ్డి, బాబన్న, రాజేశ్వర్, కిషన్, విశల్, నారాయణ, సందీప్, రమేష్ పాల్గొన్నారు.

సన్మానం

ఉట్నూర్‌రూరల్: జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా పదోన్నతి పొందిన రాయిసిడం చిత్రును ఆదివాసీ సంఘం నాయకులు, రాజకీయ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మాజీ ఎంపీపీ జైవంత్‌రావు, సిడం సోనేరావు, కుమురం వినాయక్, కోలా సత్తన్న పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

సిరికొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఇమామ్ అన్నారు. ఆదివారం మండలంలోని మహాలక్ష్మి ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి సాధ్యమన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని కొనియాడారు.

ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణను ప్రారంభిస్తున్న రవికిరణ్ యాదవ్

ఆదిలాబాద్‌టౌన్: మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ట్రస్ట్ భవనంలో మహిళలకు ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్, కుట్టుశిక్షణ, ఉన్ని దుస్తుల తయారీపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబానికి ఆసరాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాథోడ్ రమేశ్, విష్ణువర్ధన్, గంగాధర్, శ్రీనివాస యాదవ్, రవికాంత్ యాదవ్, పూజ, వీణ, పూజిత, నవిత పాల్గొన్నారు.

జిల్లా వాసికి అదనపు కలెక్టర్‌గా పదోన్నతి



రాయిసిడం చిత్రును సన్మానిస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ జిల్లా మావలకు చెందిన రాయిసిడం చిత్రుకు అదనపు కలెక్టర్‌గా పదోన్నతి లభించింది. జగిత్యాల జిల్లాలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా పనిచేస్తున్న ఈయనకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లాకేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో చిత్రును ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇందులో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొడం గణేశ్, ఉట్నూర్ మాజీ ఎంపీపీ జయవంత్‌రావు, కలెక్టరేట్ రిటైర్డ్ ఏవో రాంరెడ్డి, తహసీల్దార్ విశ్వంబర్, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

‘సోయం’ను విమర్శిస్తే ఊరుకోం



మాట్లాడుతున్న మంగం విషంరావు

ఉట్నూర్‌రూరల్: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సోయం బాపూరావు సుప్రీం కోర్టులో వేసిన విషయంపై మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ విమర్శించడాన్ని ఖండిస్తున్నామని రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గుస్సాడిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోయం బాపూరావు బీజేపీలో ఉండగా కేసు వేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఆయనను విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు., ఆదివాసీలకు దక్కాల్సిన ఉద్యోగాలు ఉపాధిని లాక్కొని ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. సమావేశంలో భీమన్న, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

తలమడుగు: సద్గురు శ్రీ పూలాజీ బాబా చూపిన మార్గంలో నడవాలని పూలాజీ బాబా తనయుడు ఇంగ్లే కేశవ్, సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పరమహంస సద్గురు పూలాజీ బాబా ధ్యాన కేంద్రం 27వ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. సామాజిక కార్యకర్తను మౌనిష్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సురేశ్‌రెడ్డి, నీలగిరి అశోక్, శ్రీనివాస్ రెడ్డి, సుకుమార్ పెట్కూలే, తుకారామ్, సునీత, సోనూసింగ్ పాల్గొన్నారు.

‘బీజేపీ, కాంగ్రెస్‌లవి మాయమాటలు’

బేల: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలని మాయమాటలేనని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మండలంలోని అవాల్‌పూర్ గ్రామంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ హయాంలో అవాల్‌పూర్ గ్రామంలో రూ. 4.16కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని పక్కన పెట్టి, మాయమాటలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రిమ్స్‌లో తొలగించిన ఉద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్, తాక్రే గంభీర్, సతీష్ పవార్, జక్కుల మధుకర్, కారం సురేశ్, దీపక్‌గౌడ్, దేవన్న, తేజ్‌రావు, కిషన్ పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయండి



సమావేశమైన నాయకులు

బోథ్: బోథ్ మండల కేంద్రంలోని కుమురం భీం విగ్రహం వద్ద ఈనెల 9న నిర్వహించే ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆదివాసీ భవనంలో తుడుందెబ్బ, ఆదివాసీ సంఘాలు, రాయిసెంటర్ సార్మెడిలు సమావేశమయ్యారు. ఆదివాసీ సంఘాలు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పటేల్ యూత్ కన్వీనర్‌గా పాల శంకర్

నేరడిగొండ: పటేల్ యూత్ నియోజకవర్గ కన్వీనర్‌గా వడూర్ గ్రామానికి చెందిన పాల శంకర్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు జనరలిట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, పటేల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాల శంకర్‌కు నియామక పత్రం అందజేశారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాల్ చౌహాన్ బీఆర్ఎస్‌లో చేరారు. బోథ్ ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం అనిల్ జాదవ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ కేవలం రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ పార్టీ అని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గీత కరణ్, గులాబ్, మదన్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ట్రాక్టర్



మూలనపడిన ట్రాక్టర్ ఇంజన్

సాత్నాల: భోరజ్ మండలం అకొలి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ నిరుపయోగంగా మారింది. రెండు ఏళ్లుగా ఉపయోగించ లేదు. చెత్త సేకరణ, వ్యవసాయ అవసరాలకు అద్దెకు ఉపయోగపడే ట్రాక్టర్, నిధులు లేని కారణాలతో మూలన పడింది. అధికారులు స్పందించి ట్రాక్టర్‌కు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

‘బలవంతపు చందాలు వసూలు చేస్తే చర్యలు’

ఆదిలాబాద్‌టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చందాల పేరిట బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో మాట్లాడారు. ఆదిలాబాద్ సబ్ డివిజనల్ వ్యాప్తంగా యువత, గణపతి కమిటీ సభ్యులు ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా చందా వసూళ్లకు పాల్పడితే బాధితుల ఫిర్యాదుల మేరకు వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని బాల కేంద్రంలో ఉచిత కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు బాలకేంద్రం సూపరింటెండెంట్ మిట్టు రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5:30 గంటల నుంచి 7 గంటల వరకు అదే విధంగా సాయంత్రం 5:30 గంటల నుంచి 7 గంటల వరకు ఉచిత కరాటే శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ముందుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అదే విధంగా బాల కేంద్రంలో 5 నుంచి 16 సంవత్సరాల లోపు బాల, బాలికలకు శాస్త్రీయ నృత్యం కూచిపూడి, జానపదం, చిత్రలేఖనం, క్రాఫ్ట్, హార్మోనియం, పియానో, తబలా, డోలక్, కంజరా వంటి అంశాలలో శిక్షణను ఇస్తామన్నారు. వివరాలకు 97036 86368 సంప్రదించాలని సూచించారు.

క్లుప్తంగా

‘ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్’



కాంగ్రెస్ మేనిఫెస్టో పంచుతున్న నాయకులు

ఇచ్చోడ: అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్, హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ముఖార (కె) మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సూభాష్‌లు ఆరోపించారు. ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిపెస్టోను ఇంటింటికీ పంపిణీ చేశారు. అధికారంలోకి వచ్చి వంద రోజులు అవుతున్నా.. ఆరు గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ



మాట్లాడుతున్న మాజీ ఎంపీ సోయం

ఇచ్చోడ: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం నారాయణరెడ్డిని ఆదివారం మాజీ ఎంపీ సోయం బాపురావు ఇచ్చోడలో పరామర్శించారు. గత వారం రోజుల క్రితం నారాయణరెడ్డి కాలు విరగడంతో సోయం ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు మోహరాజ్ అహ్మద్, జాల్లై జాకు, బత్తుల అశోక్, ఆసీఫ్‌ఖాన్, అక్కెపెల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సైనికుడికి సన్మానం



సన్మానిస్తున్న ఎస్సై, ఉపాధ్యాయులు

జైనథ్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పూర్వ విద్యార్థి ఆకుల మహేందర్ ఆర్మీ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సై పవర్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్నేహమనేది మర్చిపోతున్న రోజుల్లో గత 25 సంవత్సరాల నుంచి స్నేహ బంధాన్ని కొనసాగించడం చాలా సంతోషకరమన్నారు. స్నేహితుల దినోత్సవం రోజున పదవి విరమణ పొందడం అదే విధంగా 22 సంవత్సరాలు దేశ సేవకు అంకితం కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో సంపత్ కుమార్, ఉపాధ్యాయుడు లింగన్న, తోటి మిత్రులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఆదిలాబాద్‌టౌన్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ చెత్త బుట్టలతో పాటు బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేశారు. అనంతరం సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేయవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కిష్టు, అశోక్ రావు, అనిల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నార్నూర్: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఇంగ్లిష్ సీఆర్‌టీ గెస్ట్ ఉపాధ్యాయ పోస్టు కోసం దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారిని హిమబిందు ఆదివారం తెలిపారు. డిగ్రీ, బీఈడీ, టెట్ క్వాలిఫై ఉన్న మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 4 నుంచి 7 వరకు కస్తూరిబా గాంధీ పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

పీవీటీజీలకు నామినేటెడ్ అవకాశం కల్పించాలి

ఆదిలాబాద్‌రూరల్: అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న పీవీటీజీలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించేలా కాంగ్రెస్ అధిష్ఠానం చొరవ తీసుకోవాలని కొలాం సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గోవింద్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో ఆదివారం ఆయన మాట్లాడారు. అటవీ ఉత్పత్తులు, పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలను అటవీ అధికారులు అడ్డుకుంటున్నారన్నారు. విషయాన్ని గతంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న సీతక్క దృష్టికి సైతం తీసుకెళ్లినా ప్రయోజనం చేకూరలేదన్నారు. ఇందులో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొడప సానేరావు, కుమ్రం సూరు యువ సేన జిల్లా అధ్యక్షుడు కుమ్ర రాజు, ఆదిలాబాద్ డివిజన్ అధ్యక్షుడు టేకం గణేశ్ పాల్గొన్నారు.